# ఐఎస్ ఓ సర్టిఫికేషన్ రెన్యువల్ సాధించిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల



**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి:** అవరోధాలను అధిరోహించి ముందుకు వెళ్తున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల మరొక మైలురాయిని అధిగమించింది. జిల్లాలోని ఐఎస్ఓ రెన్యువల్ సర్టిఫికేషన్ సాధించిన రెండవ కళాశాలగా నమోదైనది. ఈ సర్టిఫికేషన్ కళాశాలలో ఉన్న మౌలిక సదుపాయాలు విద్యా సంబంధమైన అన్ని విషయాలను ఆడిట్ చేసిన తర్వాత అందజేయడం జరుగుతుంది. ఈ సర్టిఫికేషన్ కమిషనరేట్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ ఉత్తర్వులను అనుసరించి హెచ్ వైఎం సర్టిఫికేషన్ ప్రైవేట్ లిమిటెడ్ వారు అందజేసినట్లు ప్రిన్సిపల్ ఒక ప్రకటనలో తెలియజేయడం జరిగింది. కళాశాలకు ఐఎస్ ఓ రెన్యువల్ సర్టిఫికేషన్ గుర్తింపు రావడం పట్ల కళాశాలకు మంచి గుర్తింపు లభించిందని కళాశాల ప్రిన్సిపల్ ఏఎల్ ఎన్ శాస్త్రి తెలిపారు. కళాశాలకు ఐఎస్ ఓ గుర్తింపు రావడం పట్ల కళాశాల ప్రిన్సిపల్ ఏఎల్ ఎన్ శాస్త్రి, వైస్ ప్రిన్సిపల్ రవికుమార్, అధ్యాపకులు డాక్టర్ ఇందిర, అరుణ, డాక్టర్ సుజాత, డాక్టర్ వీరన్న, అప్రోజ్, శ్రీనివాసరావు మరియు అధ్యాపకేతర బృందం హర్షం వ్యక్తం చేశారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఐఎస్ఓ రెన్యువల్



ఐఎస్ఓ ధ్రువపత్రాన్ని చూపుతున్న అధ్యాపకులు

మధిర పట్టణం, న్యూస్‌టుడే: మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఐఎస్ఓ రెన్యువల్ సాధించింది. జిల్లాలోనే ఐఎస్ఓ రెన్యువల్ ధ్రువీకరణ పత్రం సాధించిన రెండో కళాశాల కావడం గమనార్హం. కళాశాలలో మౌలిక వసతులు, విద్యాపరమైన విషయాల్లో ఆడిట్ అనంతరం కమిషనరేట్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ ఉత్తర్వులను అనుసరించి హెచ్‌వైఎం సర్టిఫికేషన్ ప్రయివేట్ లిమిటెడ్ అందించినట్లు ప్రధానాచార్యులు కేఎల్ఎన్ శాస్త్రి తెలిపారు. తమ కళాశాలకు ఈ ఘనత దక్కడం పట్ల వైస్ ప్రిన్సిపల్ కె.రవికుమార్, అధ్యాపకులు డా.ఎస్ ఇందిర, జి.అరుణ, డా.పి.సుజాత, డా.వీరన్న, ఎస్కే అఫ్రోజ్, ఎం.శ్రీనివాసరావు హర్షం వెలిబుచ్చారు.

# మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఐఎస్‌వో గుర్తింపు



గుర్తింపు పత్రంతో అధ్యాపక బృందం

**మధిర మార్చి 27 (ప్రభన్యూస్)** మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు మరోసారి ఐఎస్ఓ గుర్తింపు వచ్చిందని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శాస్త్రి  బుధవారం విలేకరులకు తెలిపారు. అనేఅవరోధాలను అధిరోహించి ముందుకు వెళ్తున్న మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాల మరొక మైలురాయిని అధిగమించిందని ఆయన తెలిపారు. జిల్లాలోని ఐఎస్ఓ గుర్తింపును రెన్యువల్ సాధించిన రెండవ కళాశాలగా మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఖ్యాతి గడించిందన్నారు. కళాశాలలో ఉన్న మౌలిక సదుపాయాలు మరియు విద్యా సంబంధమైన అన్ని విషయాలను ఆడిట్ చేసిన సిబ్బంది సంతృప్తి చెందిన తర్వాతనే ఈ సర్టిఫికేషన్  అందజేస్తారని ఆయన తెలిపారు. ఈ సర్టిఫికేషన్ కమిషనరేట్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ ఉత్తర్వులను అనుసరించి హెచ్.వై.ఎం. సర్టిఫికేషన్ ప్రైవేట్ లిమిటెడ్ వారు అందజేసినట్లు ప్రిన్సిపల్ తెలిపారు. అధ్యాపక బృందం సమిష్టిగా పనిచేయడం వల్లే మధిర ప్రభుత్వడిగ్రీ కళాశాలకు ఐఎస్ఓ గుర్తింపు వచ్చిందన్నారు. కళాశాలకు ఐఎస్ఓ గుర్తింపు రావడం పట్ల కళాశాల ప్రిన్సిప ల్ ఏఎల్ఎన్ శాస్త్రి , వైస్ ప్రిన్సిపల్ కె. రవికుమార్, అధ్యాపకులు డాక్టర్ ఎస్.ఇందిర, జి.అరుణ, డాక్టర్ పి. సుజాత, డాక్టర్ కె. వీరన్న, షేక్.అప్రోజ్, ఎం. శ్రీనివాసరావు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఐఎస్ఓ గుర్తింపు



సర్టిఫికెట్‌తో ప్రిన్సిపాల్, అధ్యాపకులు

**మధిర:** మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు రెండో సారి ఐఎస్ఓ గుర్తింపు లభించింది. ఈ మేరకు కళాశాల ప్రిన్సిపాల్ ఏఎల్ఎన్.శాస్త్రి బుధవారం వివరాలు వెల్లడించారు. జిల్లాలోని ఐఎస్ఓ గుర్తింపు రెన్యువల్ సాధించిన రెండో కళాశాలగా నిలిచిందని తెలిపారు. అధ్యాపక బృందం సమష్టిగా కృషి చేయడంతో మంచి ఫలితాలు నమోదవుతుండగా, ఐఎస్ఓ గుర్తింపు వచ్చిందని చెప్పారు. ఈసమావేశంలో వైస్ ప్రిన్సిపాల్ కె.రవికుమార్, అధ్యాపకులు డాక్టర్ ఎస్.ఇందిర, జి.అరుణ, డాక్టర్ పి.సుజాత, డాక్టర్ కె.వీరన్న, షేక్ అఫ్రోజ్, ఎం.శ్రీనివాసరావు పాల్గొన్నారు.